[illegible]



కసిరెడ్డి సాహితీ త్రింశతి

ఇ.నెం.2-2-1136/7/1-C, న్యూ నల్లకుంట, హైదరాబాద్-44. ఫోన్: 7550530

కసిరెడ్డి సాహితీ త్రింశతి

కర్షకునిగా
కవిగా
వక్తగా
ఆచార్యునిగా
కథాకారునిగా
పరిశోధకునిగా
సంపాదకునిగా
సాహిత్య రూపక ప్రయోక్తగా
సంఘటనా సాహిత్య నిర్మాతగా
జాతీయవాద సాహిత్య ప్రచారకునిగా
సాహిత్యంలో సాంస్కృతిక వాద సిద్ధాంత ప్రవక్తగా
అన్నిటికిమించి
వివిధ రంగాల్లో క్రియాశీలకార్యకర్తగా...




ముప్పయి సంవత్సరాల సాహిత్య ప్రస్థానంలో
ప్రచురించిన గ్రంథాలు 62

ఈ త్రింశతి ఉత్సవాల్లో...

15 వ్యాససంపుటాలు
5 కవితా సంపుటాలు
5 కథా సంపుటాలు
5 అవీ....ఇవీ...

వెల్వరిస్తున్నాం


కసిరెడ్డి సాహితీ త్రింశతి ఉత్సవ సంఘం




రూపక ప్రయోక్తగా




పురస్కార గ్రహీతగా



ప్రశంసకునిగా



ప్రశంసలందుకొంటూ



చర్చలో పాల్గొంటూ



సభలో నోట్సు తీసుకొంటూ

కసిరెడ్డి సాహితీత్రింశతి - నేపథ్యం

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో డా॥కసిరెడ్డి వెంకటరెడ్డి ఆచార్యులు (ప్రొఫెసర్). 1947 ఆషాఢ పౌర్ణమి నాడు వారు జన్మించారు.(పాఠశాలలో ఇది ఒక సం॥ ఎక్కువగా నమోదయ్యింది). వారి స్వగ్రామం పాలమూరు జిల్లా ఆమనగల్లు మండలంలోని పోలెపల్లి. కర్షక కుటుంబంలో జన్మించిన డా॥కసిరెడ్డి హెచ్.ఎస్.సి పూర్తి అయిన తర్వాత వ్యావసాయిక జీవనానికే అంకితమయ్యారు. క్రియాశీల యువకర్షకునిగా పేరు తెచ్చుకొన్నారు. అయితే అనేక కారణాల వల్ల వ్యవసాయవృత్తి వదలి పెట్టాల్సివచ్చింది.

ఉద్యోగం - బాధ్యతలు - రచనలు

ఆ తర్వాత రెండు సం॥లు పాలెం ప్రాచ్య కళాశాలలో చదివి Dip.O.L. పరీక్షలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రథమశ్రేణిలో ప్రప్రథమునిగా ఉత్తీర్ణులయ్యారు. 6 సం॥లు మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుపండితునిగా పనిచేశారు. అప్పుడే B.O.L పరీక్ష ఇచ్చి O.U. లో ప్రథమ శ్రేణిలో రెండోర్యాంకుతో పాసయ్యారు. ఆ తర్వాత M.O.L . పరీక్ష ఇచ్చి ప్రథమశ్రేణిలో ప్రప్రథమునిగా ఉత్తీర్ణులై స్వర్ణపతకం అర్హత సంపాదించారు. B.A. కేవలం ఇంగ్లీషు పరీక్ష ఇచ్చి, M.A. తెలుగు పూర్తిచేయడానికి అర్హత సంపాదించారు. కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్సు డిగ్రీ కళాశాలలో 1973లో లెక్చరర్‌గా చేరారు. అక్కడున్నప్పుడే ప్రైవేటుగా O.U. లో M.A. తెలుగు ఇచ్చి ప్రథమశ్రేణిలో రెండోర్యాంకు సంపాదించారు. 1982లో తెలుగు పొడుపు కథలపై పరిశోధన చేసి డాక్టరేటు (Ph.D.) పట్టా సాధించారు. 1985లో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో లెక్చరర్‌గా చేరారు; రీడరయ్యారు; ప్రొఫెసర్ అయ్యారు. ఈ లోగా అభిరుచితో సంస్కృతం ఎం.ఎ కూడా పూర్తి చేశారు.

ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయ కోఠి మహిళా కళాశాలలో తెలుగు శాఖ అధ్యక్షులుగా, B.O.S. ఛైర్మెన్‌గా పదవీబాధ్యతలు నిర్వహిస్తూ, ఎం.ఎ, ఎం.ఫిల్ తరగతులకు బోధిస్తూ, అనేక సాహిత్యధార్మిక సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా

నలుగురిలో కలిసి తిరుగుతూ, వివిధ రంగాలకు తమ సేవలందిస్తూ, క్రియాశీల కార్యకర్తగా-కర్మయోగిగా పలువురి ప్రశంసలందుకొంటూ, జాతీయ భావనా భావుకులచేత "చైతన్యశ్రీ"గా (వారు చైతన్య శ్రీ పద్య కవితా సంపుటి వెల్వరించారు; దీనికే రాష్ట్రస్థాయిలో "తుమ్మల పద్య కవితా పురస్కారం" లభించింది) పిలువబడుతూ,1994లో సాహిత్య రజతోత్సవం జరుపుకొని ఒకేరోజు 14 పుస్తకాలు ఆవిష్కరింపజేసి రికార్డు సృష్టించి పలువురి మన్ననలందుకొన్నారు.

ఈ 30 ఏళ్ల సాహిత్య జీవితంలో ఇప్పటికి 60 కి పైగా గ్రంథాలు ప్రచురించారు. ఎన్నో పత్రికల్లో ఫీచర్సు వ్రాశారు; వ్రాస్తున్నారు. వారానికి కనీసం రెండు రచనలైనా ఏదో ఓ పత్రికలో ప్రచురిస్తుంటారు. నెలలో ఇరవై రోజులు విద్యా, సాంస్కృతిక, సాహిత్య, ధార్మిక రంగాలకు చెందిన సంస్థల్లో ఉపన్యసిస్తుంటారు. ఇవన్నీ పోగా యువకవుల రచనలకు ప్రోత్సాహమిస్తుంటారు. గుప్తదానమూ చేస్తుంటారు.

సేవా ప్రవృత్తి


దివిసీమలో వరదలు వచ్చినప్పుడు వస్తుసేకరణ చేశారు. అక్కడి సేవా కార్యక్రమాల్లో పాల్గొని వచ్చారు. లాతూరులో భూకంపం వచ్చినప్పుడు విరాళాలు సేకరించి వివేకానంద కేంద్ర ఆధ్వర్యంలో సేవాభారతి ఆధ్వర్యంలో యువకులు పాల్గొనేట్టుచేశారు. నల్లగొండలో అంధుల సంక్షేమాభివృద్ధి సంఘానికి సలహాదారులుగా ఉంటూ, అనేక సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆర్థిక పుష్టినీ స్థిరత్వాన్ని కలిగించడంలో ఆ సంఘానికి సహకరించి వారిలో ఒకరై వ్యవహరించారు. ముళ్లపూడి వారి జాతీయ సాహితీ పురస్కారం ఏర్పాటులో, రాష్ట్ర కవి డా॥ఓగేటి అచ్యుత రామశాస్త్రి గారి సాంస్కృతిక సాహిత్య పురస్కారం స్థిరపడటంలో తమదైన యోగదానాన్ని అందించారు.

పత్రికారంగం

సాధన మాసపత్రిక 5 సం॥లు, మాతృ అర్చన మాసపత్రిక 5సం॥లు, ధర్మసారథి మాసపత్రిక 2 సం॥లు, సాహితీ స్రవంతి (లిఖిత మాసపత్రిక కామారెడ్డిలో) రెండున్నర సం॥లు నిర్వహించారు. ప్రస్తుతం గత 12 సం॥లుగా గీతాజ్ఞానయోగ సమాచార్ మాసపత్రికకు సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ పత్రికలకు వ్రాసిన సంపాదకీయాలే దాదాపు 300 వరకు ఉన్నాయి. ఈ పత్రికల్లో ఇతర పత్రికల్లో ప్రచురించిన కవితలూ-కథలూ-వ్యాసాలు (సంపాదకీయాలతో కలిపి) మొత్తం 1600 వరకు ఉంటాయి. అందులో దాదాపు వ్యాసాలే 1100 వరకు ఉంటాయి.

అధ్యయన అధ్యాపనాల్లో ఉండి, రచన జర్నలిజం తెలుగు కళాశాలలో పత్రికల్లో భాషపై అతిథి ఉపన్యాసాల ద్వారా శిక్షణనిస్తూ, ఇన్ని రచనలుచేసిన డా॥ కసిరెడ్డి గారి 30 సం॥ల సాహిత్య జీవితం ఓ మైలురాయిగా జ్ఞాపకంగా నిలవాలని 2002వ సం॥ పూర్వార్ధంలో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నగరాలలో వారి పుస్తకావిష్కరణలు సాహితీ సమాలోచన సదస్సులు నిర్వహించాలని సంకల్పించాం.

వారిశిష్యులతో సాహితీ బంధువులతో పోషకులతో ఉత్సవ సంఘం ఏర్పడింది. ఆశీస్సులు అభినందనలందించే పెద్దలతో ఆహ్వాన సంఘం ఏర్పడింది. సాహిత్య సమాలోచన సదస్సుల చివరలో ఒక ప్రత్యేక సంచిక వెల్వడుతుంది. ఈలోగా వారిది వరకు ప్రచురించిన కొన్ని గ్రంథాలు పునర్ముద్రింపబడతాయి. ఈ త్రింశతిని పురస్కరించుకొని 30 పుస్తకాలు ఆయానగరాలలో జరిగే ఈ సాహితీ సమాలోచన సదస్సులలో ఆవిష్కరించబడతాయి. ఇదొక మంచి పని; పదికాలాలపాటు నిలబడేపని; వారికిది మేం చేస్తున్న అక్షరాభిషేకం. ఈ అభిషేకోత్సవంలో మీరూ మేమూ అందరమూ భాగస్వాములమే.



కర్షకునిగా
కవిగా
వక్తగా
ఆచార్యునిగా
కథాకారునిగా
పరిశోధకునిగా
సంపాదకునిగా
పండితునిగా
విమర్శకునిగా
సాహిత్య రూపక ప్రయోక్తగా
సంఘటనా సాహిత్య నిర్మాతగా
జాతీయవాద సాహిత్య ప్రచారకునిగా

సాహిత్యంలో సాంస్కృతిక వాద సిద్ధాంత ప్రవక్తగా

అన్నిటిని మించి...

వివిధ రంగాల్లో క్రియాశీల కార్యకర్తగా

వెలిగిన - వెలుగుతున్న

చైతన్యశ్రీ కసిరెడ్డి గారి ముప్పయేళ్ల సాహిత్య సేవకు గుర్తింపుగానే కసిరెడ్డి సాహితీత్రింశతి.

సప్పిడిసుభాన్‌రెడ్డి
గౌరవాధ్యక్షులు:

కొండాలక్ష్మీకాంతరెడ్డి
కార్యాధ్యక్షులు:

సాధననరసింహాచార్య
కార్యదర్శి

మాదిరాజు హరినందన్
సంయోజకులు

ప్రశంసలు

సీ॥ ఆచార్య పీఠంబు నధివసించినవేళ-ఆతడు తానొక్క అమరగురువు
ఛాత్ర సంభాషణా సమయమందున తాను-సౌమిత్రికిన్ రామచంద్రునట్లు
భరతావనీ శౌర్య ప్రాశస్త్య మూహించు-సమయాన రాణాయె స్వయముగాను
ఆగ్రహోద్వేలోద్యమావసరంబున-నిటలాక్షుడే తాను నిజము గాను
బాలకులలోన నాతడు బాలకుండు-పెద్దవారిలో నాతడు పెద్దవాడు
కపటమెరుగని నవ్వుతో కలసి మెలగు-వజ్ర కమలంబనన్ గురువరుడువెలగు.

-శ్రీ ఎం.వి.పట్వర్ధన్.

శ్లో॥ అధ్యాపనస్య సమయేతు బృహస్పతిశ్చ- వక్తృత్వవాద సమయేనను కృష్ణ ఏవ ।
సాహిత్యయజ్ఞ కరణేపిచ వ్యాస ఏవ - అధ్యాత్మ భావ విషయే సవశిష్ఠ ఏవ॥

శ్లో॥ హిన్దూ జనోద్ధరణ శక్తి నియుక్త చిత్తః - సమ్మాన్య జానపద శోధన లగ్న బుద్ధిః
ఏతేన భారత సురాష్ట్ర సురక్షణార్థం - దేహం గృహం హృదయమేవ సమర్పితం॥

-శ్రీ ఎర్రోజు వెంకటేశ్వర్లు

డా॥ కసిరెడ్డి ప్రచురించిన గ్రంథాలు

1. శ్రీ భగవద్గీత (గేయకృతి) ప్రథమ ముద్రణ 1972, ద్వి.ముద్రణ 1991, తృతీయ ముద్రణ1994,చతుర్థ ముద్రణ 2001.
2. రెడ్డి మాట (పద్యాలు) 1969
3. గాంధితాత (పద్యాలు) 1971
4. ప్రబోధమాల (గేయాలు) 1973
5. శాంతిదూత (పద్యాలు) 1976
6. పాలెము వెంకటేశ్వరా! (శతకం) 1976
7. శ్రీ నరసింహ శ్రితార్తి భంజనా! (శతకం) 1976
8. మున్నూరు ముక్తకాలు (గేయాలు) 1976
9. అలక (కథల సంపుటి) 1976
10. వయసు - వలపు (నవల) 1977
11. సంస్కర్త (నవల) 1978
12. రాగజ్వాల (నవల) 1980
13. హిందువులపై రామాయణ ప్రభావం (వ్యాసాలు) ప్రథమ ముద్రణ 1980, ద్వితీయ ముద్రణ 1988, తృతీయ ముద్రణ 1994
14. శ్రీ కాలభైరవ స్వామి (వ్యాసాలు) 1980
15. ఆంజనేయుడే ఆదర్శం (వ్యాసం) 1980
16. మా పల్లె (నవలిక) 1981
17. సుడిగుండాల్లో సూరీడు (నవలిక) 1981
18. పొడుపు కథలు - ఒక పరిశీలన (వ్యాససంపుటి) 1986
19. వర్ణాంతర వివాహాలు ఆమోద యోగ్యమా! (వ్యాస సంపుటి) 1986
20. చిటాగాంగ్ వీరగాథ (హిందీ నుండి అనువాదం) 1987
21. దారి తప్పిన పంజాబ్ (హిందీ నుండి అనువాదం) 1987
22. జాతి జీవనంపై రామాయణ ప్రభావం(వ్యాసాలు) 1988
23. సిందూరం (వచన కవితలు) 1988
24. తెలుగు పొడుపు కథలు (సిద్ధాంత గ్రంథం) 1990
25. శ్రీ భగవద్గీత - ఉపనిషత్తులు (వ్యాసాలు)
    ప్రథమ ముద్రణ 1991
    ద్వితీయ ముద్రణ - 1994, తృతీయ ముద్రణ 2001

26. ఆర్యులెవరు? (హిందీ నుండి అనువాదం)
ప్ర.ముద్రణ 1991
ద్వితీయ ముద్రణ 1991

27. భజగోవిందం (గేయాలు) 1992

28. నియంత నిజాం నిజరూపం (వ్యాసాలు)మూడు
నెలల్లో మూడు పర్యాయాలు ముద్రణ 1992
ఆతర్వాత ద్వి.ముద్రణ 1996
తృ.ముద్రణ 1998

29. చైతన్య శ్రీ (పద్యకవితా సంహిత) 1992

30. హైదరాబాదు సంస్థానంలో నిజాం దురంతాలు (వ్యాసాలు)
ప్రథమ ముద్రణ 1992
ద్వితీయ ముద్రణ 1998

31. రుద్రమదేవి (నవల) 1993

32. జాగృత సాహితి (వ్యాస సంపుటి) 1993

33. డాక్టర్జీ (బుఱ్ఱకథ) 1993

34. డాక్టర్ అంబేద్కర్ (బుఱ్ఱకథ) 1993

35. గోరక్షణ (బుఱ్ఱకథ) 1994

36. యుగయుగాల్లో హిందుత్వ జాగరణం (వ్యాసాలు) 1994

37. శ్రీ కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి శతకం 1994

38. శ్రీ కృష్ణ సందేశం (వ్యాస సంపుటి) 1994

39. సింహగర్జన (గేయ సంహిత) 1994

40. శ్రీ చందనం (వచన కవితా సంపుటి) 1994

41. సుభాషిత గీతాత్రిశతి (పద్యకవితా సంపుటి) 1994

42. లేతమబ్బులు (పద్యకవితా సంహిత) 1994

43. పాలమూరు జిల్లా జానపద గేయాలు (సంకలనం) 1994

44. రంగారెడ్డి జిల్లా జానపద గేయాలు (సంకలనం) 1994

45. పత్రికల్లో భాష (వ్యాస సంపుటి) 1994

46. జానపద సాహిత్యం - అధ్యయనం - అనుశీలనం(వ్యాససంపుటి) 1994

47. నేతాజీ (బుఱ్ఱకథ) 1997

48. చైతన్య సాహితి (41 సంపాదకీయాలు) 1997

49. జాతీయ సాహితి (సాహిత్య విమర్శ) 1997

50. జానపద కళా దర్శనం (జానపద సాహిత్య విమర్శ) 1997

51. హైదరాబాదులో జాతీయోద్యమం (వ్యాసాలు) 1998

52. అండమాన్లో ఆజన్మాంతం (హిందీ నుండి అనువాదం) 1996

53. నూరు చిన్న కథలు
ప్రథమ ముద్రణ 1999, ద్వితీయ ముద్రణ 2000,తృ.ముద్రణ 2001

54. శతశ్లోకేన పండితః (వ్యాఖ్యానం) 2000

55. భారతీయ మహిళ (వ్యాససంపుటి) 1997

56. ఆదర్శ మూర్తి బి.ఎస్.ఎన్.రెడ్డి (జీవిత చరిత్ర) 1999

57. జై తెలంగాణా (గేయాలు) 1969

58. విష్ణు సహస్రనామాలు (అర్థయుక్తంగా) 1997

59. వేమన త్రిశతి (మన్నూరు పద్యాలకు తాత్పర్యం) 2001

60. వివేకానందుని చికాగో ఉపన్యాసాలు 1996

61. భగవద్గీతకు (సరళ తాత్పర్యం) 1996

62. కాపుబిడ్డ (తాత్పర్య వివరణం) 2001

వివిధ పత్రికల్లో దాదాపు వేయి వ్యాసాలు
దాదాపు 120 గ్రంథాలకు పీఠికలు
ఆకాశవాణి దూరదర్శన్లలో దాదాపు 25 వరకు ప్రసంగాలు
కసిరెడ్డి పద్య సాహిత్యంపై తెలుగు విశ్వవిద్యాలయంలో పరిశోధన.
వివిధ పత్రికల్లో 100 గ్రంథాలకు పై చిలుకుగా సమీక్షలు.

జీవితంలో కొన్ని జ్ఞాపకాలు

1. పేరు : డా॥కసిరెడ్డి వెంకటరెడ్డి, (M.A.,(Telugu) M.A.(Sanskrit) M.O.L.(Telugu) PTCE, Ph.D.

2. తల్లిదండ్రులు : శ్రీమతి ద్రౌపదమ్మ, శ్రీ మేఘారెడ్డి

3. స్వస్థలం : పోలెపల్లి గ్రామం, ఆమనగల్లు మండలం, మహబూబునగరు జిల్లా.

4. ఉద్యోగం : ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో ప్రొఫెసర్, అంతకుపూర్వం 1973 నుండి 1985 వరకు కామారెడ్డిలోని డిగ్రీ కళాశాలలో లెక్చరర్, అంతకుపూర్వం 1967 నుండి 1973 వరకు పాలమూరు జిల్లాలోని మాడ్గులలో తెలుగు పండితులు.

5. పరిశోధన : తెలుగు పొడుపు కథలు, జానపద సాహిత్యం మీద, జానపద ప్రదర్శన కళల మీద విశేష పరిశోధన చేసి 12 పుస్తకాలు అచ్చువేయడం జరిగింది. జానపద కళలు యక్షగానం, చిరుతల రామాయణంపై విశేషంగా కృషి చేయడం జరిగింది.

6. పర్యవేక్షణలో Ph.D. లు : చేసినవారు 9, చేస్తున్నవారు 6

7. పర్యవేక్షణలో ఎం.ఫిల్ : చేసినవారు 8, చేస్తున్నవారు 4

8. ఇంతవరకు ప్రచురించిన గ్రంథాలు : 62

9. త్రింశతి సందర్భంగా ప్రచురిస్తున్నవి : 30

10. పునర్ముద్రణ అవుతున్నవి : 5

11. జాతీయ అధ్యయన సదస్సులలో సమర్పించిన వ్యాసాలు : 30

12. ప్రాంతీయ సదస్సులలో సమర్పించిన వ్యాసాలు : 40

13. ఇంతకు పూర్వం నిర్వహించిన పత్రికలు:

సాధన (సాహిత్యమాస పత్రిక) 5సం॥లు, ధర్మసారథి 2 సం॥లు, మాతృఅర్చన 5సం॥లు

14. నిర్వహిస్తున్న పత్రికలు : గీతాజ్ఞానయోగ సమాచార్ (ఆధ్యాత్మిక మాస పత్రిక 1991 నుండి)

15. పత్రికల్లో ఫీచర్స్ (వ్రాస్తున్నవి, వ్రాసినవి) : సాహితీ జాగృతి, (జాగృతి), మాతృమందిరం, సంపాదకీయం (విశ్వహిందు), శ్లోక వ్యాఖ్యానం, సంపాదకీయాలు

(గీతాజ్ఞాన యోగ సమాచార్), సంపాదకీయాలు (మాతృఅర్చన) యువత (విశ్వ హిందు) మాటా మంతి (జన్మహక్కు), చిత్రిక (కాలజ్ఞానం), పద్య ప్రబోధం (విశ్వహిందు), చిన్న కథ - పెద్ద సందేశం (వివిధ పత్రికలలో) మంచి మాట (ఆంధ్ర భూమి), తీయని తెలుగు కథలు (ఆంధ్ర ప్రదేశ్), మంచి శ్లోకం (జాగృతి), మంచి పద్యం (జాగృతి), మంచి పుస్తకం (జాగృతి), గీతాజ్ఞానం (గీతాజ్ఞానయోగ సమాచార్), రెడ్ల చరిత్ర-సంస్కృతి (రెడ్డి పత్రిక), రాజకీయ వ్యంగ్య వ్యాఖ్య (జాగృతి), కిరస్తానీ కీలకాలు (జాగృతి), నక్సలైట్ల కథాకమామిషు (జాగృతి), యువత (సప్తగిరి).

16. తెలుగు శాఖలో బాధ్యతలు : తెలుగుశాఖ డి.ఆర్.డి.ఎస్.లో జానపద విభాగానికి సహ కో ఆర్డినేటర్, ఉస్మానియా మహిళా కళాశాల-కోఠి. తెలుగుశాఖ అధ్యక్షులు, బి.ఓ.ఎస్. చైర్మన్ (O.U.C.W, కోఠి)

17. ఇతర సంస్థల్లో బాధ్యతలు : 1. కార్యదర్శి: జాతీయ సాహిత్య పరిషత్ ఆంధ్ర ప్రదేశ్.

2. కార్యదర్శి: అఖిలభారతీయసాహిత్య పరిషత్, దక్షిణ భారత్, 3.ఉపాధ్యక్షుడు: జానపద సాహిత్య పరిషత్, ఆంధ్రప్రదేశ్, 4.విద్వత్సమితి సభ్యుడు, సరస్వతీ విద్యాపీఠం, ఆంధ్రప్రదేశ్. 5.సంపాదకుడు, గీతజ్ఞానయోగ సమాచార్, (మాసపత్రిక). 6. సలహా మండలి సభ్యుడు, విశ్వ హిందు, మాసపత్రిక, 7. కార్యదర్శి, హితసాహితి, కామారెడ్డి (1985 వరకు), 8. సలహాదారులు, వివేకానంద యువకేంద్ర, ఆంధ్రప్రదేశ్, 9. సభ్యుడు, సంపాదక మండలి-జాగృతి,10. నల్లగొండ అంధుల సంక్షేమ అభివృద్ధి సంఘం సలహాదారు, 11. గౌరవసంపాదకులు రసవాహిని పత్రిక, 12. ప్రధాన సలహాదారులు-తెలుగు తల్లి పత్రిక.

18. విశేషాలు:ప్రత్యేకతలు: సాహితీ జాగృతి ఫీచర్లో దాదాపు 300 వ్యాసాలు వ్రాయడం, జానపద సాహిత్యంపై 12 గ్రంథాలు వెల్వరించడం,కామారెడ్డిలో లయన్స్,రొటే రియన్ల చేత ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్కారం,కామారెడ్డి లో ఉపన్యాసకునిగా ఉన్నప్పుడు రక్షాబంధన్ సందర్భంగా ఒకే రోజు 12 గ్రామాలలో ప్రసంగించడం,1975 అత్యయిక పరిస్థితి సందర్భంలో లోక సంఘర్ష సమితి (ఎల్.ఎస్.ఎస్) పక్షంలో లిఖిత

పత్రిక సైక్లోస్టయిల్ పత్రికలు నిర్వహించడం(వందేమాతరం,ఇందూరువాణి),కసిరెడ్డి పద్య సాహిత్యంపై తెలుగు విశ్వవిద్యాలయంలోపరిశోధన జరగడం,హిందూవాహిని ప్రచురించిన "నియంత నిజాం నిజరూపం" మూడు మాసాలలో మూడు సార్లు అచ్చయి 10 వేల కాపీలు అమ్ముడు కావడం,ఒకటిన్నర సం॥ కాలంలోనే నూరు చిన్నకథలు మూడు సార్లు ప్రచురింపబడడం,ఒక సం॥లోనే "శతశ్లోకేన పండితః" రెండుసార్లు ప్రచురింపబడడం, సాహిత్యధార్మిక సాంస్కృతిక సామాజిక విషయాలపై వెలువడ్డ దాదాపు 50 ప్రత్యేక సంచికలకు సంపాదకునిగా ఉండడం.

పురస్కారాలు - బిరుదుసత్కారాలు

1. 1984లో కామారెడ్డిలో రోటరీ తదితర సేవాసంస్థల ఆధ్వర్యంలో **ఉత్తమదేశిక** బిరుదుతో సన్మానించారు. అంతకు పూర్వమే లయన్స్ తదితర సంస్థలు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించాయి.
2. 1993 డిసెంబర్లో చీరాలలో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో శ్రీ తుమ్మల సీతారామమూర్తి **పద్య కవితా పురస్కారం** లభించింది.
3. 1994 సెప్టెంబర్లో సిద్ధిపేట జాతీయ సాహిత్య పరిషత్ వారు మెదక్ జిల్లా లోని వివిధ సంస్థల వారు **కనకాభిషేకం** చేశారు.
4. 1994లో ఒకే సారి 14 పుస్తకాలు ప్రచురించి విడుదల చేసిన సందర్భంగా భాగ్యనగర్లో నిర్వాహకులు కసిరెడ్డి రజత సాహితిఉత్సవ సమితి వారు జానపద **సాహిత్య కేసరి** బిరుదు ప్రదానం చేశారు.
5. 1997 నవంబర్లో వానమామలై వరదాచార్యుల పేరిట ఏర్పాటు చేసిన **సంప్రదాయసాహిత్య పురస్కారం** కరీంనగర్ జిల్లాలోని కోరుట్లలో భారతీసాహిత్య సమితివారి చేత ఇవ్వబడింది.
6. అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ సర్వేశ్వరానందగిరి గారు 1997లో కలువకుర్తి లో జరిగిన వేదాంత మహా సభల్లో **ఉపన్యాసకేసరి** బిరుదాన్ని సభామోదంతో ప్రకటించారు.
7. గోలకొండ సాహిత్య విజయం 24 ప్రదర్శన లివ్వడంలో ప్రధాన సూత్రధారిగా ప్రయోక్తగా వ్యవహరించిన కారణంగా రాష్ట్రకవి డా॥ఓగేటి అచ్యుత రామశాస్త్రి 1998లో వికారాబాదులో జరిగిన ఒక సదస్సులో **సాహిత్యధర్మసేనాని** బిరుదు ప్రదానం చేశారు.
8. 1997లో నల్లగొండలో జరిగిన సాహిత్య సదదస్సులో **సాహితీ మేఖల** పురస్కార ప్రదానం జరిగింది.
9. సమాజహిత కారకమైన ఉత్తమ సాహిత్య సృష్టికి గాను 1999 ఏప్రిల్‌లో కామారెడ్డి గరిశకుర్తి సాహిత్య సేవాసమితివారు **గరిశకుర్తి సాహిత్య పురస్కారం** ఇచ్చి సన్మానించారు.
10. 1999 డిసెంబర్లో షాదునగర్ శ్రీమలయాళ స్వామి ఆశ్రమాధిపతులు శ్రీ శ్రీ శ్రీ నిత్యశుద్ధానందగిరి స్వామి వారు ధార్మికసాహిత్య బంధు బిరుద ప్రదానం చేశారు. అయితే ఇవన్నీ పబ్లిసిటీకి ఏనాడు డా॥కసిరెడ్డి గారు ఉపయోగించుకోలేదు. కర్మయోగంలో డీలాపడిపోతున్న వ్యక్తికి ఇవన్నీ ప్రోత్సాహకాలే కానీ కీర్తికిరీటాలు కావని వారంటారు.

జాతీయ - ప్రాంతీయ అధ్యయన సదస్సుల (Seminors) నిర్వహణ

1. "నూరేండ్ల చారిత్రక నవల" పై 1998 నవంబర్లో, ఉస్మానియా విశ్వవిద్యాలయ కోఠీ మహిళా కళాశాల లో జాతీయ అధ్యయన సదస్సు నిర్వహించారు.
2. "జానపద సాహిత్యంలో మహిళ" అనే అంశంపై 1998 డిసెంబర్లో ఉస్మానియా విశ్వవిద్యాలయ కోఠి మహిళా కళాశాలో జాతీయ అధ్యయన సదస్సు ఆర్గనైజర్‌గా వ్యవహరించి నిర్వహించారు.
3. 1996 నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్ జాతీయసాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో అఖిలభారత స్థాయిలో సాహిత్యంలోజాతీయత అనే అంశంపై రెండురోజుల జాతీయసదస్సు హైదరాబాదులోని కేశవమెమోరియల్ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు.
4. "సాహిత్యంలో సాంస్కృతిక చైతన్యం" అనే అంశంపై 1998 జనవరిలో అఖిలభారతీయ సాహిత్యపరిషత్ ఆంధ్రప్రదేశ్ జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయఅధ్యయన సదస్సు నిర్వహించారు.
5. 1998 ఆగష్టులో పదిరోజులు ఉస్మానియా విశ్వవిద్యాలయ మహిళాకళాశాలలో విద్యార్థినుల నిమిత్తం దశదిన సంస్కృత తరగతుల (Spoken Sanskrit Classes) నిర్వాహకులుగా వ్యవహరించారు.
6. 1996 నవంబర్లో భాగ్యనగర్లోని ఆంధ్రసారస్వత పరిషత్ హాల్లో 5రోజులు ఆధునిక పంచకావ్యాల పై (శివభారతం, రాణాప్రతాపసింహచరిత్ర, ఆంధ్రపురాణం, వందేమాతరం, పోతన చరిత్రం) జా.సా.ప. ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు.

7. ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో మంచాలలో, భాగ్యనగర్లో రెండుపర్యాయాలు చిరుతల నాటక(నాట్య) ప్రదర్శనకు సంయోజకులుగా వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

8. ఉస్మానియా విశ్వవిద్యాలయం థియేటర్ ఆఫ్ ఆర్ట్స్‌శాఖలో,కోఠి మహిళాకళాశాల తెలుగుశాఖలో ఆయా సదస్సులలో భాగంగా యక్షగాన ప్రదర్శన సంయోజకులుగా వ్యవహరించారు.

9. ఆంధ్రప్రదేశ్ జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో 2001 ఆగష్టులో రామాయణ భారతభాగవతాలపై మూడురోజులు అధ్యయన సదస్సులు నిర్వహించారు.

10. 1998-2000 మధ్యకాలంలో తెలంగాణ అంతటా ఇరవై నాలుగు పర్యాయాలు గోలకొండ సాహితీ విజయ ప్రదర్శన చేయించారు.ఆ ప్రదర్శనలన్నిటికీ ప్రయోక్తగా వ్యవహరించారు.

11. కార్గిల్ యుద్ధ సందర్భంగా 75 మంది కవుల కవితలను సేకరించి కదన విజయం కవితా సంపుటి ప్రచురించడమే కాక, "కదనవిజయం" పేరిట భాగ్యనగర్లో రెండు పర్యాయాలు, సిద్ధిపేటలో ఒకసారి, వికారాబాదులో ఒకసారి సాహిత్య రూపకాన్ని ప్రదర్శించారు.అదే ఆ తర్వాత స్వదేశీ విజయంగా పరివర్తన చెందింది.

12. బ్రహ్మ శ్రీ బి.యం.రామశర్మ శతావధానంలో 2001 అక్టోబర్లో 3 రోజులు సంయోజకులుగా వ్యవహరించారు.

సమాజం-సాహిత్యం-స్పందన

సమాజంలో దేశంలో విశ్వంలో వస్తున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొనే డా॥కసిరెడ్డి ఆయా ప్రక్రియల్లో రచనలు చేశారు. ఆయా సమస్యలకు స్పందించి వారు వ్రాసిన రచనలెన్నో పత్రికల్లో ప్రచురింపబడ్డాయి. అవి దేశకాల పరిస్థితుల కనుగుణంగా తాత్కాలిక శాశ్వత పరిష్కారాలనూ సూచించాయి.

గేయాలు: 1969-70లలోనే గేయాన్ని భావవాహకంగా ఎన్నుకొని, నేటి వరకు వందల కొలది గేయాలు రచించారు. యుద్ధాలు, వరదలు, భూకంపాలు, కరువుకాటకాలు, తదితర జాతీయ సమస్యలకు స్పందించి వ్రాశారు. వరకట్నం, అంటరానితనం, మద్యపానం, అతివ్యయం, వ్యసనలోలత్వం తదితర అనేక అంశాలపై గేయాలు రచించారు. ఈ గేయాల్లో కొన్ని ప్రబోధమాలలో,అయోధ్య గీతాల్లో, విజయవిపంచిలో, సింహగర్జనలో చూడవచ్చు. పత్రికల్లో వచ్చిన వందల

కొలది గేయాలు ఇంకా ముద్రణకు నోచుకోలేదు. వాటిలో కొన్ని ఈ త్రిశతి ఉత్సవాల్లో వెలుగు చూస్తున్నాయి.

పద్యాలు: డా॥కసిరెడ్డి 1967 లోనే పాలెము వేంకటేశ్వరా శతకం వ్రాశారు. 1969లో రెడ్డి మాట వ్రాశారు. ఆ తర్వాత అప్పుడప్పుడు ఖండకావ్యాలు ప్రచురించారు. అనేక శతకాలు ప్రచురించారు. సంస్కృతి, జాతీయత, దేశభక్తి, దైవభక్తి ప్రధానంగా ఈ పద్యగ్రంథాల్లో కనిపిస్తాయి. వారి పద్య కావ్యాలపై పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో శ్రీ జ్ఞానేశ్వరాచారి ఎం.ఫిల్ చేశారు.

జానపదప్రక్రియలు: గోరక్షణ,నేతాజీ,డా॥అంబేడ్కర్,డాక్టర్జీ వంటి నాలుగు బుర్రకథలు డా॥రెడ్డి వ్రాశారు. ఈ నాలుగు అనేక పాఠశాలల్లో ప్రదర్శింపబడ్డాయి. ఎన్నో జానపద గేయాలు సంకలనం చేశారు. అందులో కొన్ని ప్రచురించారు. వందలకొలది వ్యాసాలు వ్రాశారు. ఆ వ్యాసాలు కొన్ని గ్రంథరూపంలో వెలువడ్డాయి. 850 పుటల తెలుగు పాడుపు కథల సిద్ధాంత గ్రంథం ప్రచురించారు. దేశ సామాజిక సమస్యలకు స్పందిస్తూ వ్రాసిన గీతాలెన్నో ఆయా సంస్థలూ పత్రికలు ప్రచురించాయి. కన్యాకుమారి వివేకానంద కేంద్ర వారు కొన్ని పాటలు కేసెట్లకెక్కించారు.

కథానికలు-నవలలు: డా॥కసిరెడ్డి గారి శ్రీమతి స్వర్గీయ కస్తూరి గారి పేరిట వీరు వ్రాసిన కథలూ-నవలలు పత్రికల్లో అచ్చయినాయి. ఒక కథల సంపుటి ఆరునవలలు గ్రంథరూపంలో వచ్చాయి. తమ పేరిట ప్రచురించిన నూరు చిన్న కథలు ఒకటిన్నర సంవత్సరంలోనే మూడు పర్యాయాలు అచ్చయింది. కొన్ని టీవిఛానళ్లకు సామెతల కథలు, పొడుపుకథలు కూర్చుచేసి ఇచ్చారు. రుద్రమదేవి చారిత్రక నవలికకు మంచిపేరు వచ్చింది. దాదాపు పది చారిత్రక నవలికలు ముమ్ముందు ప్రచురించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. గాథా సప్తశతి ఆధారంగా ఆంధ్రప్రదేశ్ పత్రికలో ఇప్పుడు తీయని తెలుగు కథలు వ్రాస్తున్నారు.

వ్యాసాలు-విమర్శ గ్రంథాలు: జాగృతి తదితర పత్రికల్లో వందలకొలది వ్యాసాలు డా॥కసిరెడ్డి వ్రాశారు. దేశకాలపరిస్థితుల కనుగుణంగా వ్రాసిన ఈ వ్యాసాలు పత్రికల్లో అచ్చయ్యాయి. ఈ వ్యాసాలలో కొన్ని గ్రంథ రూపంలో వెలువడ్డాయి. సాహిత్యసాంస్కృతిక సామాజిక ధార్మిక వ్యాసాల వైవిధ్యాన్ని పరిశీలిస్తే వారి బహుముఖ ప్రజ్ఞ ప్రస్ఫుటమవుతుంది. జానపద సాహిత్యం మీదవారు వ్రాసిన వ్యాసాలు గ్రంథరూపంలో వచ్చాయి. పలువురి ప్రశంసలందుకొన్నాయి. పర్వదినాలపై వ్రాసిన వ్యాసాలు మనస్తత్వ వైజ్ఞానిక మాననీయ సంబంధాలను ప్రత్యేకంగా విశదీకరించాయి. అలా పత్రికల్లో వచ్చిన అనేక వ్యాసాల్ని ఈ త్రింశతి ఉత్సవాల్లో సంపుటాలుగా వెల్వరిస్తున్నాం.

పీఠికలు-సమీక్షలు: ఎందరో రచయితల గ్రంథాలకు డా॥కసిరెడ్డి గారు విశ్లేషణాత్మక వివరణాత్మక పీఠికలు రచించారు. ఈ పీఠికలలో ఓ ముప్పయ్యింటిని పీఠికాసాహితి పేరిట గ్రంథంగా తెస్తున్నాం. వివిధ పత్రికల్లో వంద గ్రంథాలకుపైగా వారు పరిచయ సమీక్షలు వ్రాసి ఉంటారు. అవన్నీ ఒక దగ్గరికి సమీకరించుకోవడం ఇప్పటికే సాధ్యం కావడం లేదు. భవిష్యత్తులో ఈ ప్రయత్నంచేయవలసి ఉంది.

సంపాదకీయాలు: డా॥ కసిరెడ్డి గారు 12 సం॥గా గీతాజ్ఞాన యోగ సమాచార్ ఆధ్యాత్మిక మాస పత్రికకు సంపాదకులుగా ఉన్నారు. పత్రికలో సంపాదకీయాలతో పాటు ఆధ్యాత్మిక వ్యాసాలు ప్రచురించారు. సంపాదకులనే పేరులేకున్నా మాతృఅర్చనకు 5సం॥లు సంపాదకీయాలు, ఇతర వార్తాకథనాలు-వ్యాసాలు వ్రాశారు. ఇందులోనే దేశ విదేశీ వార్తలకు హిందీ ఇంగ్లీషుల నుండి అనువాదం చేసి వేశారు. హిందీ నుండి ఎన్నో వ్యాసాలనూ అనువదించి ప్రచురించారు. ధర్మసారథి పత్రికకు రెండు సం॥లు సంపాదకులుగా ఉండి సంపాదకీయాలు ఇతర రచనలూప్రచురించారు. రసవాహిని అందర్జాతీయ తెలుగు పత్రికకు ఇప్పటికీ గౌరవ సంపాదకులుగా సలహాదారులుగా ఉన్నారు; అందులో ఎన్నో రచనలను ప్రచురించారు. తెలుగు తల్లి పత్రికకు గౌరవసలహాదారులుగా ఉన్నారు. ఈ పత్రికలే గాక మరో అయిదారు పత్రికల సంపాదక మండలిలో సభ్యులుగా ఉన్నారు. ఇన్ని పత్రికల్లో వచ్చిన కొన్ని సంపాదకీయాలను సంపాదకీయ సాహితి పేరిట ఒకటి రెండు సంపుటాలుగా ఈ త్రింశతి ఉత్సవాల్లో వెల్వరిస్తున్నాం.

ఉపన్యాసాలు: ఈ ముప్పయి సం॥లలో చివరి 20 సం॥లు వారు నెలకు సగటున 20 ఉపన్యాసాలైనా ఇచ్చి ఉంటారు. వారు కామారెడ్డిలో ఉన్నప్పుడు ఒకేరోజు 12 ఉపన్యాసాలిచ్చి రికార్డు సృష్టించారు. సామాజిక ఉత్సవాల సందర్భంలో ఒకే రోజు నాలుగైదు ఉపన్యాసాలిచ్చేవారు. అర్ధరాత్రి అపరాత్రి అనకుండా అనేక గ్రామాల్లో నగరాల్లో ఉపన్యాసాలిచ్చి వచ్చేవారు. వాటిలో ఏ పది కూడా రికార్డు చేసుకోక పోవడం దౌర్భాగ్యం. ఇప్పటికి దాదాపు ఐదువేల ఉపన్యాసాలిచ్చి ఉంటారని అంచనా. సాహిత్యాంశాలు ధార్మికాంశాలు, సామాజికాంశాలు,సాంస్కృతికాంశాలు వారి ఉపన్యాసాల్లో మౌఖికంగా ప్రచారంలోకి వచ్చిన వాటిని రికార్డు చేసి ఉంటే అనేక భాషా విశేషాలు అధ్యయనం చేసే అవకాశం కలిగేది. అయినా అభిమానులు రికార్డు చేసుకొని వింటున్నవి సమీకరిస్తే ఓ పదైనా దొరక వచ్చు.

సాహిత్యరూపకాలు: డా॥కసిరెడ్డిగారు భువనవిజయాది సాహిత్యరూపకాల్లో ఏదో ఒక పాత్ర పోషించినా, సాహిత్యధర్మాసనం తదితర రూపకాలకు ప్రయోక్తగా

వ్యవహరించినా వారికి కీర్తి తెచ్చి పెట్టింది గోలకొండ సాహితీ విజయం. హైదరాబాదు విముక్తి స్వర్ణోత్సవాల సం॥లోనూ ఆ తర్వాత, ఈ గోలకొండ సాహితీ విజయం 24 చోట్ల ప్రదర్శింపబడింది. ఇందులో గోలకొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి పాత్ర రాష్ట్ర కవి డా॥ ఓగేటి అచ్యుత రామశాస్త్రి గారు వేయగా, డా॥ కసిరెడ్డిగారు పత్రిక ఉపసంపాదకులు ఆదిరాజు వీరభద్ర రావు పాత్ర వేసి ప్రయోక్తగానూ వ్యవహరించి రూపకాన్ని విజయవంతంగా నడిపారు. అంతేగాక శ్రీనాథ, పోతన, పెద్దన, సురవరం, జాషువా, ధూర్జటి, జాతీయకవి, జానపదకవి, మడివేలు మాచయ్య, బెజవాడ గోపాలరెడ్డి, తిక్కన, శ్యాంప్రసాద్ ముఖర్జీ, శ్రీ కృష్ణ దేవరాయలు,.. తదితర పాత్ర లెన్నో వివిధ సాహిత్యరూపకాల్లో పోషించారు.

అనువాదాలు: డా॥కసిరెడ్డి "అండమాన్‌కాప్రియప్రవాస్" అనే స్వాతంత్ర్య వీరసావర్కర్ జైలు జీవితచరిత్రను హిందీ నుండి తెలుగులోకి అండమాన్లో ఆజన్మాంతం పేరిట (300 పుటలు) అనువదించారు. చిటగాంగ్ వీరగాథ, ఆర్యులెవరు? దారితప్పిన పంజాబ్ తదితర గ్రంథాలను ఆంధ్రీకరించారు. అంతేగాక నేతాజీ, వివేకానంద,అరవిందుల వ్యాసాలను తెలుగు చేశారు. సంస్కృతం నుండి భగవద్గీతను ముత్యాల సరాల్లోకి,భజగోవిందాన్ని ఖండగతిలోకి అనువదించారు. శ్రీ వాజపేయ్ కవితలు కొన్నింటిని అనువదించి పత్రికల్లో ప్రచురించారు. ఈ అనువాదాల్లో ఆర్యులెవరు? అనే గ్రంథం మూడు పర్యాయాలు అచ్చయ్యింది.

సంచికల సంపాదకులు: సాహిత్య సాంస్కృతిక ధార్మిక సంచికల కెన్నిటికో వారు సంపాదకులుగా వ్యవహరించారు. లభిస్తున్న ఆధారాల బట్టి 50 సంచికలకు వారు సంపాదకులుగా వ్యవహరించారని తెలుస్తున్నది.

వ్యాఖ్యాత: సాహిత్య ధార్మిక సాంస్కృతిక సదస్సులకెన్నిటికో వారు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. దాదాపు 150 పై చిలుకు సదస్సులకు సభావేశాలకు వారు వ్యాఖ్యాతగా ఉండి సదస్సులను రక్తి కట్టించారు.

ముక్తాయింపు: సామాన్య కర్షకునిగా జీవితం ప్రారంభించి అసామాన్య వ్యక్తిత్వంతో వెలిగి, జీవితంలో కష్టాలు ఎదురైనా సరే నియమబద్ధమైన, నిరాడంబర జీవితంతో ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ వచ్చి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖలో ఉత్తమ బోధకులుగా పేరు తెచ్చుకొని,విద్యార్థుల అభిమానాన్ని చూరగొని చైతన్యశీల జీవితాన్ని కొనసాగిస్తున్న క్రియాశీల కార్యకర్త ఆచార్య కసిరెడ్డి గారు. అందుకే ముప్పయ్యేళ్ల వారి సాహిత్య జీవితానికి గుర్తింపుగా ఈ త్రింశతి ఉత్సవ కార్యక్రమం చేయడం సముచితంగాభావించాం.

కసిరెడ్డి సాహితీ త్రింశతి ఎలా?

1. ఆంధ్రప్రదేశ్‌లోని అనేక నగరాలలో పట్టణాలలో మండల కేంద్రాలలో సాహితీ సమాలోచనలు నిర్వహిస్తాం.
2. వారు రచించిన లలిత గీతాలు, అనువర్తిత జానపదగీతాలు, బుఱ్ఱకథలు, సమావేశాలకు ముందు ప్రదర్శిస్తాం, ప్రదర్శనలిప్పిస్తాం.
3. శ్రీ భగవద్గీత, శ్రీ భగవద్గీత ఉపనిషత్తులు, తెలుగు పొడుపు కథలు, జాతిజీవనంపై రామాయణ ప్రభావం, శ్రీ కృష్ణ సందేశం తదితర గ్రంథాలెన్నో పునర్ముద్రిస్తాం.
4. వారు పత్రికల్లో ప్రచురించిన వందల వేల వ్యాసాలలో కొన్నింటిని సంపుటాలుగా వెల్వరిస్తాం.
5. కవితా సంపుటాలు, కథా సంపుటులు, నవలలు కొన్ని ప్రచురిస్తాం.
6. ప్రచురణలన్ని ఆయా ప్రదేశాలలో సాహితీ సమాలోచన సదస్సుల సందర్భంగా ఆవిష్కరింపజేస్తాం.
7. భాగ్యనగర్లో నిర్వహించే సదస్సులలో కూడా కొన్ని ఆవిష్కరింపబడతాయి.
8. చివరి సదస్సులో కసిరెడ్డి గారి జీవన వాఙ్మయ విశేషాలతో ఓ ప్రత్యేక సంచిక వెల్వరిస్తాం.
9. ప్రాంతంలోని అనేక ప్రదేశాలలో ఏర్పడ్డ త్రింశతి ఉత్సవ సారథ్య ఆహ్వాన సంఘాలు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

ప్రభావం-ప్రయోజనం:

కవిగా-రచయితగా-పండితునిగా-విమర్శకునిగా-వక్తగా-గౌరవింపబడడం ఒక పార్శ్వం. కాని క్రియాశీల కార్యకర్తగా పదిమందిలో కలిసి పోయే నిరాడంబరునిగా అందరికీ అందుబాటులో ఉండే ఆత్మీయునిగా ఆదర్శమూర్తిగా ఎందరి మన్ననలో పొందడం మరో పార్శ్వం.

ఒకటి సమాజంపై ప్రభావం వేస్తే మరొకటి పదిమందిని సంఘటితంగా నిలిపే ప్రయోజనం సాధించిపెడుతుంది. ఆ ప్రయోజనం ఈ సమాజం ఇంకాపొందాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న

"కసిరెడ్డి సాహితీ త్రింశతి" - ఉత్సవాల్లో మీరూ భాగస్వాములు కండి! వ్యక్తి గతంగా, సంస్థాగతంగా మీ సహకారాన్ని అందజేయండి.

సంయోజకులు: **శ్రీ మాదిరాజుహరినందన్,** ఫోన్: (040)7017207

చిరునామ: 12-5-91, ప్లాట్:194, విజయపురితార్నాక, సికింద్రాబాదు-500017

భవదీయ


కసిరెడ్డి సాహితీత్రింశతి ఉత్సవ సంఘం

ఉ॥ జానపదమ్మునే తనదు జ్ఞానపథమ్ముగ నెన్నుకొన్న ప్ర
జ్ఞానిధి,జాతి సంస్కృతుల సంపద నేల గలట్టి గట్టి భా
షానది, కావ్యకల్పన విశారద మూర్తి, శతావధాన సం
ధానక చక్రవర్తి మదిదాల్చెద శ్రీ కసిరెడ్డి ధీ మణిన్.


(-బ్రహ్మశ్రీ జి.ఎం.రామశర్మ శతావధానం లో పలికిన ఆశువు)


వక్తగా


ప్రచారకునిగా


జాతీయవాదిగా


ఆలోచనల్లో


అభినందనల్లో


ఓ రూపకంలో